بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

**తహ్రీకె జదీద్ 81వ సంవత్సర ప్రారంభోత్సవ శుభప్రదమైన ప్రకటన ధనమును అల్లాహ్ మార్గములో వినియోగించుట కూడ మానవుని అదృష్టము, ధర్మబద్ధతకు సూచిక, సంకేతము. ఈ సంవత్సరం జమాఅత్ 84 లక్షల 70 వేల పౌండ్ల రూ॥లను త్యాగము చేసినది. అల్హందులిల్లాహ్. అల్లాహ్ కృపానుసారము అహ్మదియ్య జమాఅత్ భారత్ ఈ సం॥ కూడ తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకునే సౌభాగ్యము పొందినది. వివిధ రూపములోధన త్యాగము చేయు దేశముల, జమాఅత్ల పరిశీలన.**

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 07.11.2014 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ – లండన్లో ప్రసంగించిన ఖుత్బా జుమా

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ ۚ وَمَا تُنْفِقُوْا مِنْ شَيْءٍ فَإِنَّ اللّٰهَ بِهٖ عَلِيْمٌ

(ఆలె ఇమ్రాన్: 93) అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించునంత వరకు పుణ్యమును పొందలేరు.

మీరేది వినియోగించినను అల్లాహ్ దానిని నిశ్చయముగా బాగుగా ఎరుగును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దీనిని వివరించుచు ఇట్లనిరి. "ప్రపంచములో మానవుడు ధనమును అధికముగా ప్రేమించును. అందుకే స్వప్న సారాంశ విద్యలో ఇట్లు వ్రాయబడియున్నది. ఒకడు స్వప్నములో తన కాలేయము తీసి మరొకనికిచ్చినట్లు చూచినచో దీనిని ధనమని భావింతురు. అందుకే నిజమైన నిష్టాపరత, స్వచ్ఛమైన విశ్వాసము కొరకు ఇట్లు నుడివెను. لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰى تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ ۬ అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించునంత వరకు పుణ్యమును పొందలేరు. ఎందుకనగా దైవ ప్రాణుల పట్ల సానుభూతి, సత్ప్రవర్తన అధికముగా ధనమును వినియోగించు అవసరమును సూచించును. ప్రజా సేవ, దైవ ప్రాణుల పట్ల సానుభూతి విశ్వాసములో రెండవ భాగము. కనుక దీనిని ఆచరించనిదే విశ్వాసము సంపూర్ణము, ధృడము కాదు. మానవుడు త్యాగము చేయనిదే ఇతరులకెట్లు లాభము కలుగును. ఇతరుల లాభము, సానుభూతి కొరకు త్యాగము అనివార్యము. ఈ సూక్తి لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰى تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ ۬ లో ఈ త్యాగమునే తెలుపనైనది.

ధనమును అల్లాహ్ మార్గములో వినియోగించుట కూడ మానవుని అదృష్టము, నిష్టాపరతకు ప్రమాణము, సంకేతమే. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సారి ఒక అవసరమును ప్రస్తావించగా హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్హు తన గృహములోని పూర్తి

ధనమును అందించుటయే వారి జీవితములో దైవ అంకిత ప్రమాణము, సంకేతము.

(మల్ఫూజాత్ సంపుటి 2 పుట 95,96- ఇంగ్లాండ్ ఎడిషన్ 1985)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించే అనుగ్రహము మనకు లభించుట అల్లాహ్ ఉపకారము. వారు అల్లాహ్ ఆజ్ఞల, అతను బోధించిన విద్య ప్రకారము మన విశ్వాస, ఆచరణాత్మక సవరణయే కాక మన ఆధ్యాత్మిక ప్రగతి, పవిత్రత మార్గములను కూడ పవిత్ర ఖుర్ఆన్ బోధన ప్రకారము మనకు నేర్పిరి. అల్లాహ్ హక్కుల గురించే కాక ప్రాణుల హక్కుల గురించి కూడ సూచించిరి. ప్రాణము, ధనము, సమయము, సంతానమును అల్లాహ్ ప్రీతిని పొందుటకు త్యాగము చేయు ఉత్సాహము కూడ కల్పించిరి. అల్లాహ్ భోధనముల ప్రకారము తన పరిస్థితులను సవరించుకొని నిజమైన అహ్మదీయులు అనబడవలెనని వారు ప్రతి అహ్మదీతో ఆశించిరి.

కనుక మన జీవితములను వారి కోరిక, ఆశయం మేరకు చక్కదిద్దుకొనుటకు మనము ప్రయత్నించవలెను. నేను మొదటలో పఠించిన సూక్తి విశ్లేషణలో నేను చెప్పినట్లు మన ఆధ్యాత్మిక ప్రగతి కొరకు అల్లాహ్ మనకు విశ్వాసి బాధ్యతల వైపు దృష్టి మరల్చెను. వాటిలో ఒక బాధ్యత ధన త్యాగము కూడ గలదు. ఇది ఎంతో విశాలమైన అంశము. అల్లాహ్, అతని దాసుల హక్కులు చెల్లించుటకు ఇదొక గొప్ప సాధనమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. ఈ సూక్తిలో ధన త్యాగము గురించి గల విషయమును నేను ప్రస్తావింతును. ప్రజా సేవ, ధర్మ ప్రచారము కొరకు ధనము అవసరముండును. ఇది హజ్రత్ మసీహ్

మౌవూద్ అలైహిస్సలాం ప్రవచనముల సారాంశము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో ఈ కార్యములు ఉన్నత దశకు చేరవలసి యుండెను. మనము అల్లాహ్ ప్రీతిని పొందుటకు ఈ కార్యములలో పాల్గొంటున్నందుకు అహ్మదీయులవమైన మనము ఎంతో అదృష్టవంతులము. నేడు ప్రపంచము ధన వ్యామోహంలో కొట్టుకుపోతుంది. అహ్మదీయులలో అధికులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హితబోధ, శిక్షణ వలన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన ధర్మ ప్రచారము కొరకు తమ ఇష్టమైన ధనమును వినియోగించుచున్నారు. ఏదో ఒక కారణముతో ఈ ధన వినియోగము తక్కువ చేయవలసి వచ్చినప్పుడు కలతకు గురై దుఃఖింతురు.

ఈ కాలములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిచయం చేసిన ధర్మమును వ్యాపింపజేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అల్లాహ్ పంపినాడని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారానే ఇప్పుడు ఇస్లాం అభివృద్ధి ముడిపడి యున్నట్లు అల్లాహ్ నిర్ణయించినాడనుటకు హృదయముల ఈ పరిస్థితి, ధన త్యాగమే కాదు కొన్ని సార్లు ప్రాణ త్యాగ స్ఫూర్తి ఒక నిదర్శనము. అందుకే అల్లాహ్‌యే విశ్వాసుల హృదయములలో ధన త్యాగ స్ఫూర్తిని పుట్టించును. ఇటుల ఇతర రకమై త్యాగములు కూడ యున్నవి.

ఈ కాలములో కూడ త్యాగ స్ఫూర్తిని అల్లాహ్ ఏ విధముగా ప్రజల హృదయములలో కల్గించుచున్నాడో తెలుపు పలు సంఘటనలను నేను తెలిపెదను. ఒక ప్రత్యేక వర్గము లేదా ప్రత్యేక దేశము లేదా ప్రత్యేక ప్రజలలోనే కాదు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

పక్షమునకు చెందిన ప్రపంచములోని ప్రతి ప్రాంతములో నివసించుచున్న వ్యక్తి హృదయములో అల్లాహ్ ఈ ఉత్తేజము కలిగించుచున్నాడు. వారు ఆఫ్రీకాలోని సుదూర దేశములలో లేదా ఐరోపాలో నివసించువారైనా లేదా దీవులలో నివసించువారైనా కావచ్చును.

ఫాదా నగర జమాఅత్ అధ్యక్షులు ఇట్లు తెలిపినట్లు బోర్కినాఫాసు అమీర్ గారిట్లు వ్రాసిరి. ఈదుల్ అజ్‌హా వచ్చినప్పుడు భోజనము వండేందుకు కూడ నా వద్ద డబ్బులు లేకుండెను. అందుకే పండుగ సందర్భమున చేయబడు మేకపోతు బలిదానము గురించి ఆలోచించే ప్రసక్తే లేకుండెను. అదే రోజులలో తహ్‌రీకె జదీద్ గురించి మురబ్బి గారు పాఠము చెప్పేవారని వారనిరి. ధన త్యాగము గురించి, తహ్‌రీకె జదీద్ గురించి వారు సూచించిరి. నేను శుభము కొరకు రెండు వేల ఫ్రాన్క్ రూ॥ ఇందులో ఇచ్చినాను. అల్లాహ్ నా అవసరాలను పూర్తి చేయునని నేను ఊహించినాను. ఏది ఏమైనప్పటికి ఒక మహిమ సంభవించెను. మరునాడే వారి చిన్నతమ్ముడు ఆయురికోస్ట్ నుండి ఊహించని రీతిలో ఒక పెద్ద నగదు పంపెను. తద్వారా పండుగ కొరకు బలిదానము కూడ ఏర్పాటయ్యెను. కొద్ది గంటలలోనే దీనిని చూచి నా విశ్వాసము మరింత బలపడెను.

బోర్కినా ఫాసు మురబ్బి ఇట్లు వ్రాసిరి. దిద్గూ ప్రాంతపు ఒక యువకుడు తిరావలె ఆదమ్ గారు పత్తి విత్తనము విక్రయించి పూట గడుపు కొందునని దానిని కొనుగోలు చేసిరి. (అక్కడ పత్తి పంట పండించబడును) కాని అనుకోకుండా ఏ కొనుగోలు దారుడు లభించలేదు. విత్తనములు విక్రయంము కానిచో కటుంబము ఎట్లు నడుచునని వారు

కలత చెందిరి. ఒక రోజు వారు కలత చెందుచు మురబ్బి గారికి వద్దకు వచ్చిరి. అల్లాహ్ మార్గములో ఖర్చు చేసినచో అల్లాహ్ బాధలను దూరము చేయును. మీరు కూడ ఈ విషయమును పరీక్షించి చూడుమని వారనిరి. ఈ పిలుపును విని నేను తహ్‌రీకె జదీద్ చందా ఇచ్చినానని వారనిరి. అల్లాహ్ కరుణించి త్వరగా ఏర్పాటైనచో నేను ఇంకా పది వేల రూపాయలఱు ఇత్తునని ప్రతిజ్ఞ చేసితిని. ఆ యువకుడు ఇట్లనిరి. రసీదు వ్రాయగానే అల్లాహ్ ప్రత్యేక ఏర్పాట్లు చేసెను. కొన్ని రోజులలో నే విత్తనములు అమ్ముడు పోయెను. వారి ఆలోచన కంటే ఎక్కువ ఆదాయము వచ్చినందున పది వేల రూపాయలు అధికముగా వారు చందా చెల్లించిరి.

బోర్కీనాఫాసులో మరొక ప్రాంతము అనగా మరో రీజన్ గలదు. ఒక్కడి ఒక మిత్రుడు లాజీ (Laji) గారు గత సంవత్సరం బైఅత్ చేసిరి. నేనిట్లు పిలుపునిచ్చిట్లు వారికి తెలిసినది. ఏదో ఒక పిలుపులో క్రొత్త అహ్మదీయులను చేర్చవలెను. తద్వారా వారికి ధన త్యాగ స్ఫూర్తి వారిలో ఏర్పాటగును. చందా లేదా నగదు ఎంత వచ్చుచున్నదో చూడకుము. అలవాటు అగుటకు ప్రతి అహ్మదీని ధన త్యాగములో చేర్చవలెను. క్రొత్త అహ్మదీయులకు ఈ విషయము ప్రత్యేకంగా సూచించవలెను. ఒక్క పెన్స్ లేదా ఒక్క ఫ్రాన్క్ ఇచ్చినను ఇవ్వగలరని చెప్పబడినప్పుడు ఆ క్రొత్త అహ్మదీ కూడ శ్రద్ధ తీసుకొనిరి. అక్కడ వ్యవసాయము చేసే వారు నగదు ఇచ్చే బదులు ధాన్యము మార్చుకునే ఆచారము గలదు. ధాన్యము నింపి ఇచ్చుటకు సంచులు లేదా బస్తాలు ఇవ్వగలరని వారు జమాఅత్‌ను కోరెదరు. వారికి మురబ్బి గారు లేదా జమాఅత్ బాధ్యులు ఖాళీ బస్తాలు అందించిరి. నేనిప్పుడే అహ్మదీ అయినాను. జీవితాంతం ముస్లింగానే యుంటిని. చందా గురించి

నాకిప్పుడే చెప్పబడెను. నేనెన్నడు చందా కూడ ఇవ్వలేదు. వర్తమాన ఖలీఫా తప్పక చందాలో పాల్గొనాలని సూచించిరి. ఇందులో ఏ లాభమున్నదో చూచెదననే ఆలోచన వారికి కలిగెను. ఈ విధముగా వారు 22 వేల ఫ్రాన్క్ రూ॥ ధాన్యము ఇచ్చిరి. ఆ తర్వాత వచ్చిన పంట సందర్భమున వారు వచ్చి ఇట్లు తెలిపిరి. ఈ సంవత్సరం నా పంట గత సంవత్సరం కంటే రెట్టింపైనది. కనుక రెండవ సంవత్సరం వారు రెట్టింపు ధాన్యమిచ్చుటకు బస్తాలు తీసుకెళ్లిరి.

లైబేరియా అమీర్ గారిట్లు వ్రాసిరి. అక్కడి మురబ్బి గారు కేప్ టౌన్ పర్యటనకు పోయిరి. పోవుచుండగా ఒక జమాఅత్ నగ్‌బీనా (Nagbina) యున్నది. మఘ్రిబ్ నమాజ్ సమయమున మేము వచ్చెదమని వారికి సందేశమిచ్చిపోయిరి. కాని తర్వాతి జమాఅత్ విలోర్ (Vilor) చాలా పెద్దది, క్రియాశీలకమునదే కాక చందా కూడ ఇచ్చేవారు. అక్కడ చాలా ఆలస్యమైనది. ఈ నగ్‌బీనా (Nagbina) జమాఅత్ చాలా బలహీనమైన జమాఅత్ అని వారు కూడ భావించిరి. త్యాగములో కూడ వెనుకనే యున్నది. మఘ్రిబ్ నమాజ్ వరకు చేరుకుంటామని చెప్పినా పోయిన జమాఅత్ పెద్దదైనందున అక్కడ పని అధికమై ఆలస్యమైనది. ఇషా నమాజ్ కూడ అయినది. ఇషా సమయమున చేరుకోగానే మొదటి 170 మంది నిరీక్షణలో కూర్చొని యుండిరి. వర్తమాన ఖలీఫా అందరు చేరాలని చెప్పినట్లు మీరు తెలిపినందున మేమందరము తహ్‌రీకె జదీద్ చందా ఇచ్చుటకు ఇక్కడ కూర్చొనియున్నాము. జమాఅత్ సభ్యుల స్ఫూర్తి ఇది. చందా ఇవ్వరని, బలహీనులని ప్రజలు భావింతురు. కాని సరైన రీతిలో వారికి పిలుపు నిచ్చినప్పుడు త్యాగపు ప్రాముఖ్యత ఏమిటి ? ఏ ఏ

కార్యములు యున్నవి? అని వారికి ప్రాధాన్యత తెలిపినప్పుడు, ప్రజలకు స్పష్టముగా తెలిసినప్పుడు అనుక్షణం త్యాగమునకు వారు సిద్ధముగా యుందురు. బలహీన ఎక్కడైనా యున్నచో వ్యవస్థలోనే బలహీనత యుండును. అల్లాహ్ కృపానుసారమీము ప్రజల విశ్వాసములో ఎలాంటి బలహీనత లేదు.

మరల లైబేరియా అమీర్ గారే ఇట్లు వ్రాసిరి. బ్లావర్ (Blavor) గ్రామములో ఈ సంవత్సరం క్రొత్త జమాఅత్ తయారైనది. ఈ గ్రామానికి రోడ్డు లేదు కదా మట్టి రోడ్డు కూడ లేదు. ఒక అసంపూర్తి మార్గము గలదు. ఇందులో కూడ అనేక చోట్ల కాలువలపై వృక్షముల కొమ్మలతో వంతెనలు చేయబడి యున్నవి. ఈ వృక్షముల మీది నుండి పోవలసి యున్నది. మా లోకల్ ముఅల్లిమ్ అక్కడి పర్యటనకు పోయిరి. ధన త్యాగము ఏమిటో తెలుపుచు తహ్రీకె జదీద్‌ను పరిచయం చేసి, వారం రోజుల తర్వాత మరల వచ్చెదమని చెప్పిరి. మేము చాలా సుదూరములో నున్న జమాఅత్ మాది. అడవిలో యున్నాము, నిరుపేదలము. మార్గము కఠినమైనందున మరల వచ్చేందుకు బాధపడకండి. చందా, ధన త్యాగ ప్రాముఖ్యత మాకు తెలిసినది, మా వద్ద యున్నదేదో ఇప్పుడే తీసుకెళ్లండని వారనిరి. అనగా మరల ఇక్కడికి వచ్చి ఈ మార్గమపు బాధలను, ఇబ్బందులను మీరు భరించాల్సిన అవసరం లేదు. సుదూర ప్రాంత ప్రజలలో ఏ విధముగా అల్లాహ్ స్ఫూర్తి ఏ విధముగా కలిగించుచున్నాడో చూడుము. ఇప్పుడే వారిలో అహ్మదియ్యత్ ప్రవేశించెను. వాస్తవానికి ఈ బోధన అవగాహన, అంచనా వారికింకా కలుగనే లేదు. అయినను వారు మొదటి రోజు నుండే త్యాగములో అభివృద్ధి చెందుచున్నారు.

(Benin) బేనిన్ అధ్యక్షులు ఇట్లు వ్రాసిరి. మష్హూది గారు పోర్తొనేవోలో పేరు ప్రఖ్యాతలు గల అహ్మదీయులు. వారు ఒక వెయ్యి పౌండ్ల కంటే అధికముగా సమర్పించిరి. ఆఫ్రికా లాంటి దేశములలో ఇంత పెద్ద త్యాగము చాలా గొప్ప విషయము. మీరింత ఇచ్చుచున్నారు. ఇంకా వఖ్ఫె జదీద్, ఇతర చందాలు కూడ వున్నవని వారితో ముబల్లిఘ్ గారనిరి. కాని వారిట్లనిరి. నిస్సందేహముగా వున్నవి కావచ్చు. కాని నేను ఇందులో తగ్గించను. వాటికి అల్లాహ్ వేరే రకంగా అందించును. ఈ ప్రజలలో ఏర్పడుచున్న ఉత్సాహమిది.

ఏది ఏమైనప్పటికి ఈ మురబ్బి చేసినది సమంజసమే. ఎందుకనగా నగదు కూడబెట్టుట ఉద్ధేశము కాదు. త్యాగము చేయు స్ఫూర్తి కలిగించుట అసలు ఉద్ధేశము. ధన త్యాగ స్ఫూర్తి కలిగించడంతో ఆత్మ పవిత్రత కలుగును.

కొద్ది రోజుల క్రితం రబ్వాలో ఖత్మె నబువ్వత్ కాన్ఫరెన్స్ జరుగుచుండెను. ప్రతి సంవత్సరం అగును. ఇక్కడ కూడ అగును. అక్కడ మొదట ఒక మౌల్వీ చాలా ఉత్తేజపూరిత ఉపన్యాసము చేయుచు అహ్మదియ్య జమాఅత్‌నకు పెద్ద పెద్ద శక్తులు, ప్రభుత్వములు నగదు అందించుచున్నందున ప్రగతి చెందుచున్నదని అనెను. కాని కొద్ది సమయము తర్వాత అల్లాహ్ స్వయముగా వారి నోట ఇట్లు పలికించెను. ఉద్రేకములో ఇట్లనెను. అహ్మదియ్య జమాఅత్‌లోని బీదలు కూడ ధన త్యాగము చేసినందున అది అభివృద్ధి చెందుచున్నది. వారి చందా ఇంత గలదు. దీని వలన వారు ఇస్లాం ప్రచారం చేయుచు మన కంటే ముందుకు వెళ్లినారు. వాస్తవానికి మనకు ఏ ప్రభుత్వ సహాయము అవసరము లేదు,

తీసకోబడదు కూడ. ఇది జమాఅత్ సభ్యుల వినమ్రత, త్యాగపు స్ఫూర్తి అల్లాహ్ శుభము కలిగించుచున్నాడు.

సావె ప్రాంత మన ఒక ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. క్రొత్తగా చేరిన ఒక గ్రామము (Peulh) పీల్‌లో శిక్షణా సమావేశము నిర్వహించబడెను. తహ్‌రీకె జదీద్ చరిత్రాత్మక నేపథ్యము, ధన త్యాగ ప్రాముఖ్యత తెలుపబడెను. సమావేశ ముగింపులో మిత్రులు తమ తమ చందా అందించిరి. ఒక మిత్రడు ఇట్లనెను. నా వద్ద నగదు లేదు కాని చందా ఇవ్వాలనే కోరిక గలదు. స్థోమత ప్రకారము చందా ఇవ్వగలరని అక్కడి ప్రాంతీయ ముబల్లిఘ్ గారనిరి. అప్పుడు నిరుపేద అయిన ఆ మిత్రులు ఇంటికి వెళ్ళి రెండు కోడి గుడ్లు తెచ్చిచ్చి ఇవే నా దగ్గర వున్నవని అనిరి. వారి స్థోమత ప్రకారము ఇది పెద్ద త్యాగమని, సదుద్దేశమున్నచో అల్లాహ్ దృష్టిలో ఏ త్యాగము చిన్నది కాదని వారికి, జమాఅత్‌నకు కూడ చెప్పనైనది. ఆఫ్రీకా వంటి దూర దేశములలో సంభవించుచున్న ఈ విషయములు మనకు సూచించు చున్నదేమనగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు హయాంలో పిలుపునివ్వగా నిరుపేద స్త్రీలు ఈ విధముగనే కోళ్ళు, గుడ్లను తీసుకొని వచ్చేవారు. వారిలో ఇస్లాం ధర్మ ప్రచార ఉత్సాహమునకు కారణమిది.

మాలీ నుండి ఒక నివేదిక ఇట్లు గలదు. ఒక ప్రాచీన అహ్మది అబూబకర్ జార గారు ఏదో ఒక కారణముతో చందా ఇవ్వడం మానేసి, చిన్న చిన్నగా జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొనడం కూడ వదిలిరి. వారికి ఎంత నచ్చ చెప్పినా వారిలో మార్పు రాలేదు. కొంత కాలము తర్వాత వారొక రోజు మిషన్‌కు వచ్చి తన చందా ఇచి ఇట్లు చెప్పిరి. నేటి రాత్రి

వారు స్వప్నము చూసిరి. వారు చాలా లోతైన నీటిలో మునుగుచున్నారు. వారిని రక్షించుటకు ఎవరు రావడం లేదు. ఇంతలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూర్చొని వున్న నావను వారు చూచిరి. హుజూర్ వారి హస్తమును పట్టుకొని నావలో ఎక్కించుకొని ఇట్లనిరి. ఇక ముందెన్నడు చందా ఇచ్చుటలో అలసత్వము ప్రదర్శించకుము. భవిష్యత్తులో చందా చెల్లించుటలో అలసత్వము చూపనని, జమాఅత్ కార్యక్రమములలో నిర్లక్ష్యము వహించనని ఈ స్వప్నము తర్వాత వారు గట్టి వాగ్దానము చేసిరి.

ఒక వైపు ఇది చందా ప్రాముఖ్యతకు సాక్ష్యము కాగా మరో వైపు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యపు సాక్ష్యము కూడ. సుదూర దేశములోని అతి దూర ప్రాంతములోని ఒక వ్యక్తి అహ్మదియ్యత్‌ను స్వీకరించి, మరల వెనుకడుగు వేసినప్పుడు అతనికి స్వప్నము ద్వారా మార్గదర్శనము చేయబడెను.

బేనిన్ రీజన్‌లోని ఒక జోన్ అల్లాహ్ వైపు ఆహ్వానితులు షాఫియు గారిట్లనిరి. వారు ఫిత్రానా వసూలూ చేయడానికి పోయినప్పుడు తమ ప్రాంతములోని ఒకరి గృహానికి వారు చేరుకొనిరి. కుటుంబ యజమానితో ఫిత్రానా అడగగా వారిట్లనిరి. ఇంట్లో నా వద్ద మొత్తం ఈ 15 వందల ఫ్రానక్ సీఫా రూ॥ మాత్రు యున్నవి. ఒకటి రెండు రోజుల్లో నా భార్య ప్రసవించనున్నది. బాబు పుట్టబోవుచున్నాడు. అందు కొరకు నాకు నాలుగున్నర వేల ఫ్రాన్క్ సీఫా రూ॥లు అవసరమున్నవి. నేడే నా ఇంటి యజమాని మూడున్నర వేల ఫ్రాన్క్ రూ॥లు వసూలు చేయడానికి వచ్చినాడు. అతనికి నేను కిరాయ ఇవ్వలేక పోయినాని కోపగించుకొని

పోయినాడు. కనుక నా వద్ద ఇవ్వడానికి ఏమి లేవు. లోకల్ కార్యదర్శి అయిన షాఫియూ గారు వారికి నచ్చజెప్పిరి. ఇటువంటి పరిస్థితిలో చందా ఇవ్వమని అనకూడదు. కాని ఇటువంటి స్థితిలో కూడ మీరు అల్లాహ్ మార్గములో చందా ఇచ్చినచో ఫలము లభించును. వాస్తవానికి ఇటువంటి పరిస్థితులలో మన ముబల్లిఘ్లు ఆ ప్రజలకు సహాయం చేయవలెను. కాని తర్వాతి సంఘటనతో అల్లాహ్ మసీహ్ మౌవూద్ జమాఅత్‌లో ప్రవేశించే వారికి ఏ విధముగా సహకరించును, వారి మాటల విలువను ఎట్లు కాపాడునో మనకు తెలియును. అల్లాహ్ సహకరించును, అల్లాహ్ మార్గములో త్యాగము చాలా మంచి ఫలితము లభించునని కార్యదర్శి అనెను. అప్పుడతడు వెయ్యి రూ॥ ఫిత్రానాలో 5 వందల రూ॥ తహ్రీకె జదీద్ చందాలో చెల్లించెను. ఇంకా మూడు రోజులు గడవక ముందే ఆ వ్యక్తి స్వయముగా ఎంతో ఆనందముతో ఇట్లు తెలిపెను. వారు చందా తీసుకొని వచ్చిన రోజు నా వద్దకు ఒక వ్యక్తి వచ్చి, నాకు పది వేల ఫ్రాన్క్ రూ॥ ఇచ్చి నాతో ఒకప్పుడు 12 వేల ఫ్రాన్క్ రూ॥లు ఋణముగా తీసుకున్న వ్యక్తి పంపినాడని అనెను. వాస్తవానికి అనేక సార్లు అడిగినను అతడు ఋణము తిరిగి ఇవ్వలేదు. కాని చందా ఇచ్చిన తర్వాత అడగకుండానే ఋణము తీసుకున్న ఆ వ్యక్తి హృదయములో ఆలోచన కలిగించినందున ఆ నగదు తిరిగి చెల్లించెను. గృహ యజమాని కిరాయ కూడ చెల్లించినాను. ఎంతో క్షేమంగా నా భార్య ప్రసవం కూడ ముగిసెను. అల్లాహ్ నాకు సంతానము కూడ ప్రసాదించెను.

దారుస్సలాం తన్జానియా ఒక మిత్రులు ఈసా గారిట్లు వ్రాసిరి. వారు 90వ దశకంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. అంతకు ముందు

వారు క్రైస్తవులుగా నుండిరి. కాని అహ్మదియ్యత్ స్వీకరించిన తర్వాత విశ్వాసములో ఎంతో అభివృద్ధి చెందిరి. అల్లాహ్ దయానుగ్రహము ఇప్పుడు వసియ్యత్ చేసి, ధన త్యాగము చేయుచున్నారు. తన, తన కుటుంబ చందా ఎల్లప్పుడు వాగ్దానము కంటే ఎక్కువ చెల్లింతురు. జమాఅత్ బోధనలను పాటించుటలో పాత అహ్మదీయుల కంటే చాలా ముందున్నారు. అల్లాహ్ కృపానుసారము దారుస్సలాం తన్జానియా ప్రాంత అధ్యక్షులు కూడ. వారిట్లు వ్రాసిరి. దైవ మార్గములో నేను ధన త్యాగము చేయుట మొదలు పెట్టిన్నప్పటి నుండి అల్లాహ్ అనేక అనుగ్రహములు నాపై అవతరించునట్లు నేను చూచుచున్నాను. ఎన్ని అనుగ్రహములనగా వాటిని లెక్క లేదు. ఉదా॥ ఇంతకు ముందు నాకు ఒక్క గృహముండెను. కాని అల్లాహ్ కృపానుసారము ఇప్పుడు మూడు గృహాలకు యజమానిని. నా సంతానము కూడ గొప్ప సంస్థలో చదువుకొంటున్నది.

అలాడ ప్రాంత ముబల్లిఘ్ గారిట్లనిరి. ఒక సారి వారు సోయూ (Soyo) జమాఅత్‌లో పర్యటించిరి. పిల్లల హృదయాలలో అల్లాహ్ ఎట్లు ఆలోచనలు కలిగించుచున్నాడో చూడండి! 7 సం॥ల ఒక బాలిక రషీదహ్ లేదా రాషిదహ్ టమాటాలు, మిరపకాయలు, మాల్టె తీసుకొచ్చి వీటన్నిటిని చందా తహ్‌రీకె జదీద్ కొరకు తెచ్చినానని అనెను. ఈ బాలిక ప్రతి నెల చందా ఇస్తుంది. ఆమె తల్లి చందా డబ్బులు ఇవ్వనిచో రోధించునని అక్కడి అధ్యక్షులు తెలిపిరి. చందా తీసుకొనుటకు ముఅల్లిమ్ గారు వచ్చినప్పుడు ఆ బాలిక పాఠశాల పోయియుండెను. ఈనాడు మనలను చూచి ఇంటికి వెళ్లగా డబ్బులు లభించనందున తన పొలానికి వెళ్లి చందా కొరకు ఈ వస్తువులను తీసుకొచ్చినది. ఇటువంటి త్యాగపు స్ఫూర్తిని అల్లాహ్ పిల్లలో

కలిగించుచున్నాడు.

నైజేరియాలోని ఒక జమాఅత్ ఓకేనే (Okene) అధ్యక్షులు గారిట్లనిరి. నేను కొంత కాలము ఆర్థిక కష్టములతో సతమతమగుచుంటిని. కనుక చాలా ఇబ్బందులు ఎదురయ్యెను. నేను 3 నెలల నుండి చందా ఇవ్వలేదు, దీని వల్లనే నాకు ఈ ఆర్థిక ఇబ్బందులు వచ్చినవి కావచ్చునని నాకొక రోజు ఆలోచన వచ్చినది. అందు వలన 3 నెలల తర్వాత 4 వేల నాయిర చందా చెల్లించితిని. దైవికముగా అదే నెలలో నేనొక స్థలమును విక్రయించి యుంటిని. దానిపై నాకు నా అల్లాహ్ 8 లక్షల నాయిర లాభము అందించెను. అప్పుడు నా విశ్వాసము గట్టి పడడమే గాక అల్లాహ్ సత్యమైన వాగ్దానములు చేయువాడు, అతని మార్గములో త్యాగము చేసినచో అనేక రెట్లు పెంచి ఇచ్చునని నాకు తెలిసెను. వారిప్పుడు కోగి (Kogi) రాష్ట్ర రాజధానిలో నోకోజా (Lokoja) లో మస్జిద్, మిషన్ హౌజ్ కొరకు నగర ప్రాంతములో ఒక పెద్ద ప్లాట్ తీసుకొని జమాఅత్‌నకు ఇచ్చిరి.

తన్జానియా నుండి ఒక అహ్మదీ మారొండా గారిట్లు వ్రాసిరి. నేను 10వ తరగతి వరకు చదువుకున్నాను. చాలా కాలము నుండి నిరుద్యోగిగా యుంటిని. ఒక గ్యాస్ కంపనీలో నాకు సెక్యూరిటి గార్డ్ ఉద్యోగము లభించినది. 56 వేల షలింగ్ వేతనము నిర్ణయించబడెను. నేను నిబంధన ప్రకారము నా వేతనము నుండి చందా చెల్లింతును, నాకెలాంటి సమస్యలు ఎదురైనా చందా చెల్లింపులో నేను అలసత్వము పాటించనని అప్పుడే అల్లాహ్‌తో ప్రతిజ్ఞ చేసితిని. ఈ విధముగా ఆ యువకుడు తన ప్రతిజ్ఞనను పాటించెను. వారిట్లు తెలిపిరి. అల్లాహ్ కృపానుసారము ఇదే ధన త్యాగము వలన ఆ గ్యాస్ కంపనీలో నేడు నేను సీనియర్ ఫీల్డ్ గ్యాస్ ఆపరేటర్

పదవిపై వున్నాను. నాకు ఒకటిన్నర మిలియన్ షలింగ్ వేతనము లభించుచున్నది. నా విద్యార్హత 10వ తరగతే. కంపనీ నిబంధనల ప్రకారము నేనీ పదవికి అనర్హున్ని. కాని అల్లాహ్ కృపానుసారము, నిబంధన ప్రకారము ధన త్యాగపు శుభముల వలన నేనీ పదవిపై యున్నాను. నేడు కూడ నిబంధన ప్రకారము చందా ఇచ్చుచున్నాను. వీరు విధేయత, విశ్వసనీయతలో అభివృద్ధి చెందుచున్నారు. وَاَنْفِقُوْا خَيْرًا لِّاَنْفُسِكُمْ (అత్తఘాబున్:17) తమ ధనమును అతని మార్గములో వినియోగించుము. ఇది మీ ప్రాణములకు మంచిది. వీరు దీనిని అర్థము చేసుకొను వారు. వీరీ ఈ రహస్యమును అర్థము చేసుకొనువారు. అల్లాహ్ కూడ వీరిని కరుణించును.

ఇండియా నుండి తహ్రీకె జదీద్ ఇన్స్పెక్టర్ షహాబుద్దీన్ గారిట్లు వ్రాసిరి. జడ్చర్ల జమాఅత్ మొదటి వరుస వినమ్రులైన ఒక మిత్రుడు తమ (Real) రియల్ స్టేట్ వ్యాపారము ప్రభావితమైనందున ఎన్నో నెలల నుండి చాలా ఇబ్బంది పడుచుండిరి. చందాలు చెల్లించుటకు ఫోన్ చేసి ప్రార్థన కొరకు మనవి కూడ చేసేవారు. నాకు కూడ వారు వ్రాసిరి. ఈ ఇన్స్పెక్టర్ షహాబ్ గారిట్లనిరి. ఒక రోజు రాత్రి వారు ఫోన్ చేసిరి. తమ ఆర్థిక పరిస్థితి వలన ఎంతో చింతించుచుండిరి. మీరు అల్లాహ్‌పై నమ్మకముంచుకొని రెండు రకాతులు నఫిల్ చదివి నిద్రించండని వారనిరి. కొద్ది సమయము తర్వాత మరల నాకు ఫోన్ చేసి నేను తమరిని కలుసుకొనుటకు వచ్చుచున్నాను. మీరు నా కొరకు కొంత సమయము వరకు నిద్రించకండని అనిరి. వారు వచ్చినప్పుడు వారి చేతిలో భారీ నగదు యుండెను. వారిట్లనిరి. నేను ప్రార్థన చేయుచున్నప్పుడు ఒక ధనిక

వ్యాపారస్తుడు నాకు ఫోన్ చేసి వెంటనే వచ్చి నీ నగదు తీసుకెళ్ళు అని చెప్పెను. అతని నుండి నాకు పెద్ద మొత్తములో నగదు రావలసి యుండెను. కాని వచ్చే నమ్మకము నాకు లేకుండెను. చందా ఇచ్చే ఉద్ధేశము నాకున్నందున తక్షణమే అల్లాహ్ ఈ ఏర్పాటు చేసెనని వారనిరి.

బషీరుద్దీన్ నాయిబ్ వకీలుల్ మాల్ ఖాదియాన్ గారిట్లనిరి. జమాఅత్‌లోని విధేయులైన ఒక మిత్రుడు రెండున్నర శాతం అధికముగా తమ వాగ్దానము వ్రాయించి తమ కార్యాలయమునకు బయలు దేరిరి. అక్కడికి చేరుకున్న తర్వాత వెంటనే తహ్‌రీకె జదీద్ కార్యదర్శికి ఫోన్ చేసి ఇట్లు చెప్పిరి. వారు వాగ్దానము వ్రాయించి మస్జిద్ నుండి బయలు దేరగానే నాకు నా వ్యాపారములో మరింత లాభము వచ్చినట్లు తెలిసినది. ఇదంతా నిశ్చయముగా అల్లాహ్ ప్రత్యేక అనుగ్రహము, తహ్‌రీకె జదీద్ శుభము వలన జరిగినదని నేను విశ్వసించుచున్నాను. కనుక నా వాగ్దానము రెట్టింపు చేయగలరు. రెండున్నర రెట్లు ఇంతకు ముందుగానే పెంచియుండిరి. ఇప్పుడు దానిని కూడ రెట్టింపు చేసిరి. అల్లాహ్ దయానుగ్రహము మొత్తము చెల్లించిరి కూడ.

ఇండియాలోని కేరళకు చెందిన ఒక మురబ్బి ఇట్లు వ్రాసిరి. ఒక జమాఅత్ త్యాగమూర్తి మిత్రులు గత సం॥ కంటే రెట్టింపు చందా తహ్‌రీకె జదీద్ చెల్లించిరి. అల్లాహ్ కృపానుసారము ఈ సం॥ కూడ అసాధారణ హెచ్చుతో చెల్లించిరి. వారిట్లు చెప్పిరి. 7 సం॥ల క్రితం 30 వేల రూ॥లతో ముగ్గురు కూలీలతో నా వ్యాపారము మొదలు పెట్టితిని. అల్లాహ్ కృపానుసారము ఇప్పుడు ఇండియా, దుబై, ఇండోనేషియాలో Rubber Wood Furniture 8 ఫ్యాక్టరీలున్నవి. వీటిలో 500 కంటే అధిక కార్మికులు

పని చేయుచున్నారు. మీరు చూచుచున్న ఈ అభివృద్ధి నిబంధన ప్రకారము చందా చెల్లించిన ఫలితమే. నేనెప్పుడు చందా చెల్లించినా సాయంత్రము లోపు ఎన్నో రెట్లు అధికముగా సదా అల్లాహ్ నాకందించును. నేనెప్పుడు ఆర్థిక ఇబ్బందిని చూడలేదని కూడ వారు తెలిపిరి.

రబ్వాలో నాయిబ్ వకీలుల్ మాల్ చి॥ తల్హా అహ్మద్ యున్నారు. వారిట్లనిరి. కరాచిపర్యటనలో నేను వెళ్ళినప్పుడు క్లిఫ్టన్ నివాసి అయిన ఒక యువకునికి నేను తహ్‌రీకె జదీద్ గురించి పిలుపునిచ్చితిని. మీరే పెంచగలరని వారినిరి. చెప్పండి ఎంత పెంచెదను ? నేనిట్లంటిని. నాకు మీ పరిస్థితులు తెలియవు. ఈ వీధికి ఒక టార్గెట్ యున్నది. అది పూర్తి కావలెను. మీరు ఉత్తమమని భావించినంత మీరు మీ ఆదాయము ప్రకారము పెంచండి. వారికి ఒక సంఘటన వినిపించినాను. వకీలుల్ మాల్ గారు పర్యటనలో సింధ్ పోయినప్పుడు వారొక వ్యక్తితో మీ పరిస్థితుల ప్రకారము పెంచండని చెప్పిరి. నేను 5 లక్షలు అనినచో మీరు 5 లక్షలు ఇవ్వగలరా ? కాని ఆ యువకుడు ఇట్లనెను. ఆ వ్యక్తి ఉదాహరణ చెప్పి మీ నోట 5 లక్షలు అని వెలువడినది. కనుక నేను 5 లక్షల రూ॥ తహ్‌రీకె జదీద్‌లో ఇచ్చెదను. వారికి బాలుడు జన్మించబోవుచుండెను. తర్వాత వచ్చి ఆ బాలుని తరపున కూడ ఒక లక్ష రూ॥ చెల్లించిరి.

మన స్త్రీలు ఎట్లు త్యాగము చేయుచున్నారు. లాహోర్ అధ్యక్షులు ఇట్లు వ్రాసిరి. ఒక స్త్రీ తహ్‌రీకె జదీద్ చందాలో తమ చెవి కమ్మలు అందించెను. ఆర్థిక ఇబ్బందుల వలన వారి ఆభరణాలన్ని విక్రయించి యుండిరి. వారి సోదరి ఎంతో ప్రేమారాగముతో ఈ చెవి కమ్మలు చేయించి ఇచ్చెను. ఎటువంటి గృహ అవసరమున్నను నీవు వీటిని విక్రయించవలని

వాగ్దానము తీసుకొనెను. కాని ఆమె తహ్రీకె జదీద్ చందాలో ఇచ్చిన తర్వాత ఇట్లనెను. నేను నా అవసరానికి విక్రయించలేదు. అన్ని అవసరాలను తీర్చు వాడైన అల్లాహ్ మార్గములో ఇచ్చినాను. అల్లాహ్ వారి ధనములో శభము కల్గించి, వారి త్యాగమును స్వీకరించు గాక! అధికారులు కూడ ఇటువంటి వారిని గుర్తుంచుకోవలెను. ఇంతగా ఇబ్బందిలో పడవేయకూడదు. కొన్ని సార్లు ఆర్థిక కార్యదర్శులు, తహ్రీకె జదీద్ కార్యదర్శులు ప్రజలను పీడింతురు. వారి పరిస్థితి చూసి వారితో వసూలు చేయవలెను.

తహ్రీకె జదీద్ జర్మనీ జాతీయ కార్యదర్శి ఒక రుణగ్రహీత మిత్రుని సంఘటన ఇట్లు వ్రాసిరి. వారు తహ్రీకె జదీద్‌లో తమ ప్రత్యేక వాగ్దానము వ్రాయించిరి. అల్లాహ్ వారి ఆదాయమును ఎంతో పెంచెను. తద్వారా మొత్తము రుణము చెల్లించబడెను. వారికి అసాధ్యముగా నున్న క్రొత్త గృహము కొనుగోలు చేసే అనుగ్రహము కూడ లభించినది. 35 సంవత్సరముల నుండి జర్మనిలో యుంటున్నాను. ఎన్నడు ఇంత ఆదాయము కాలేదు. ఋణముతో నాకు మోక్షము లభించడమే కాక రెండున్నర నెలలలో 40 వేల యూరో ఆదాయము పెరిగినది. ఆదాయము కూడ వచ్చినది. లాభము కూడ వచ్చినది.

తహ్రీకె జదీద్ కార్యదర్శి ఒక మహిళ సంఘటన ఇట్లు వ్రాసిరి. నేను తహ్రీకె జదీద్‌లో వినమ్రతతో ఏదో కొంత ఇచ్చుచున్నాను. నేను ఏమి ఇచ్చినానో ఎవరికి చెప్పకూడదు. (ఈ పేరు తెలుపకుము. కాని వారి త్యాగము మాత్రము చేసినారు) నేను అల్లాహ్ ప్రీతిని మాత్రమే కోరుచున్నాను. చాలా ఆభరణాలు, నగదు చెల్లించిరి. నా కుమారుని

గురించి నాకున్న పుణ్య కోరికలను అల్లాహ్ పూర్తి చేయవలెనని దుఆ చేయగలరు. అల్లాహ్ వారి కోరికలను పూర్తి చేయుగాక!

స్విట్జర్ల్యాండ్ ముబల్లిఘ్ ఇన్చార్జ్ ఇట్లు వ్రాసిరి. బేతం రెడ్ జిపి (Betim Redzepi) గారు మగ్దూనీన్ వంశస్తులు స్విస్ దేశీయులు. గత సంవత్సరం అక్టోబర్లో వారు బైఅత్ చేసిరి. తహ్రీకె జదీద్ సంవత్సరం ముగింపునకు 5 రోజులు మాత్రమే మగిలి యుండెను. జమాఅత్లో చేరగానే ఒక వెయ్యి స్విస్ ఫ్రాన్క్ అసాధారణ నగదు వాగ్దానము చేయకుండానే తహ్రీకె జదీద్లో చెల్లించిరి. వచ్చే సంవత్సరంలో కూడ వెయ్యి వాగ్దానము వ్రాయించిరి. సంవత్సరం మధ్యలో తహ్రీకె జదీద్ ప్రాముఖ్యత తెలిసినందున తన వాగ్దానమును రెట్టింపు చేసిరి. తహ్రీకె జదీద్తో పాటు వఖ్ఫె జదీద్ చందా కూడ రెండు వేల ఫ్రాన్క్ వ్రాయించిరి. వారు పని చేయుచున్న కంపనీ ఎంతో విలువైన కోర్సును వారి కొరకు అందించెను. సాధారణముగా అనుభవముండి, 35 సంవత్సరముల వయసు దాటిన వారికి మాత్రమే ఈ కంపనీ ఈ కోర్సు చేయించును. అనేక మంది ఈ కోర్సు చేయుటకు కోరెదరు. కాని వారికి అవకాశము లభించదు. నా వయసు 23 సం॥లు. నేను ఈ కోర్సు గురించి ఆలోచించనే ఆలోచించ లేదు. కాని కంపనీ స్వయముగా ఈ కోర్సును నాతో చేయించదలచి అవకాశమిచ్చెను. ధన త్యాగ ఫలితము వల్లనే అల్లాహ్ నాకిది ప్రసాదించెను.

యూరప్లో కూడ క్రొత్తగా వచ్చువారికి అల్లాహ్ ఈ విధముగా తన ఉనికి పట్ల నమ్మకము కల్గించు చున్నాడు. మగ్దూనీన్ (Swiss) స్విస్ అహ్మదీ బేకిం (Bekim) గారున్నారు. వారిట్లనిరి. నేను పని చేయుచున్న

కంపనీ యజమాని చాలా లోభి, కఠిన హృదయుడైన మానవుడు. ఒకరికి అతడు డబ్బులిచ్చుట చాలా కష్టము. (Workers) వర్కరకలకు అతి తక్కువ జీతమిస్తాడు. తరచుగా జీతము పెంచుటకు నినదించుచున్నారు. అతడు ఈ నినాదాలను విస్మరించుచుంటాడు లేదా దాటవేస్తాడు. వారిట్లనిరి. ఒక సారి అతడు నన్ను తన కార్యాలయానికి పలిచి ఇట్లనెను. నేను నీ వేతనము పెంచుచున్నాను. నేనిట్లడిగితిని. మీరు ఈ సమస్యలలో చాలా కఠిన వైఖరి అవలంభింతురు. మీరు స్వయాన ఎందుకు నా జీతము పెంచుటకు ఆలోచించినారు. యజమాని ఇట్లనెను. నాకు తెలియదు. కాని ఈ ఆలోచన చాలా గట్టిగా హృదయములో కలిగినది. చాలా కాలము నుండి నేను నీ జీతము పెంచలేదు. అందుకే నీ జీతమును నేను పెంచవలెను. వారిట్లనిరి. ఎటువంటి బాహ్య కారణము లేనిదే నా వేతనము పెంచెను. ఇది ధన త్యాగ ఫలితమేనని నేను భావించుచున్నాను.

ఇక్కడి రీజ్నల్ అమీర్ లండన్ నసీరుద్దీన్ గారు ఒక మిత్రుని సంఘటన ఇట్లు వ్రాసిరి. ఒక అహ్మదీ మిత్రుడు తెలిపిన ప్రకారము తహ్రీకె జదీద్ చందా విషయములో నాకు సహకరించుమని అల్లాహ్‌తో చాలా ప్రార్థన చేసినాను. కార్యాలయానికి వెళ్ళే సమయమున రైలులో ప్రయాణించక బస్సులో ప్రయాణించాలని తద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యమే కాకా కిరాయ కూడ మిగులునని అల్లాహ్ నాకు ఆలోచన కల్గించెను. బస్సులో ప్రయాణించడంతో అర గంట అధిక సమయము పడును. కాని నేను తక్షణమే అమలు చేయడం మొదలు పెట్టినాను. ఇటుల రోజు 2 పౌండ్లు మిగిలినవి. సంవత్సరం మొత్తం వారు అలాగే చేసిరి. మొత్తం 400 పౌండ్లు మిగలగా తహ్రీకె జదీద్ చందా ఇచ్చిరి. ఈ

కోణంలో కూడ ప్రజలు ఆలోచింతురు.

ఇక్కడే లండన్‌లో ఒక వ్యక్తి ఇంట్లో దోపిడి చేసి మొత్తం ఎత్తుకెళ్లినారు. తహ్‌రీకె జదీద్ చందా కొరకు కేటాయించిన వెయ్యి పౌండ్లు మాత్రం భద్రముగా నున్నవి. చందా నగదు అయినందున ఈ నగదు సురక్షితముగా యున్నది. అందుకే నేను దీనిని ఇచ్చుచున్నాను అని ఇచ్చిరి. దొంగలతో జాగ్రత్త కూడ ముఖ్యమే. ఇంట్లో ఆభరణాలను వుంచుకోకూడదని ఇప్పుడు పోలీసులు ఆసియన్లను జాగరూకులు చేయుచున్నారు. కొందరు అవసరాని కంటే ఎక్కువ జాగ్రత్త పడుచుంటారు. గృహాలకు, కిటికీలకు, వెంటిలేటర్లకు, తలుపులకు తాళాలు వేసి తాళంచెవిలను దాచిపెడుదురు. కనుక అవపరము వచ్చినప్పుడు వారు స్వయముగా బయటికి పోవలసినచో ఎట్ల బయటికి వెళ్లాలని భార్య, పిల్లలు ఇబ్బందిలో చిక్కుకుంటారని నేను విన్నాను. ఇంత జాగ్రత్త అవసరము లేదు. సముచిత రూపంలో జాగ్రత్త వహించవలెను.

ఆస్ట్రేలియా మిషనరీ ఇన్చార్జి గారిట్లు వ్రాసిరి. కొద్ది రోజుల క్రితం ఖుద్దాముల్ అహ్మదియ్య ఇజ్తిమాలో నేను తహ్‌రీకె జదీద్ చందా వైపు ఖుద్దామ్ (యువకులు), అత్ఫాల్ (బాలలు) కు సూచించియుంటిని. బాలలకు వావ్‌చర్స్ రూపంలో బహుమానములు కూడ అక్కడ ఇవ్వబడినవి. ప్రస్తావించదగ్గ ముగ్గురు బాలలు అర్సలాన్, ఆతిఫ్, కామ్రాన్ గలరు. వీరికి 89 డాలర్ల వావ్‌చర్ బహుమానములు లభించినవి. సూచించిన తర్వాత ఈ ముగ్గురు బాలలు తమ వద్ద నున్న 11 డాలర్లు కలిపి మొత్తం 100 డాలర్లు తహ్‌రీకె జదీద్ చందాలో వెంటనే ఇచ్చిరి.

ఎన్నో సంఘటనల నుండి ఈ కొన్ని సంఘటనలను

ప్రస్తావించినాను. పాత అహ్మదీయులు మాత్రమే త్యాగము చేయడం లేదు, నేను చెప్పినట్లు ఆఫ్రికా, యూరప్‌లో కూడ క్రొత్తగా చేరు వ్యక్తులు, బాలలు, స్త్రీలు కూడ ఆశ్చర్యకర రీతిలో త్యాగములు చేయుచున్నారు. వారి ఈ త్యాగ స్ఫూర్తిని చూచి ఆశ్చర్యము కలుగును.

ఒక మురబ్బి గారు నాకిట్లు వ్రాసిరి. అనివార్య చందా తీసుకోబడుచున్నప్పుడు ఈ తహ్‌రీకె జదీద్, వఖ్ఫె జదీద్ చందా అవసరమేమిటి ? స్వయముగా మురబ్బి గారే మరల ఇట్లు వ్రాసిరి. ఈ విమర్శ చేయు వ్యక్తి సాధారణంగా అనివార్య చందాలో కూడ వెనుకబడి యున్నారు. మస్జిద్‌నకు చాలా తక్కువగా వచ్చెదరు. చందా ఇవ్వనివారిలో వీరున్నారు. దీని సమాధానము ఇందులోనే వచ్చినది. ఇటువంటి వారే ఈ రకమైన విమర్శలు చేయుదురు. కాని అనివార్య చందాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వవలెనని గుర్తుంచుకోవలెను. సంపాదించుచున్న ప్రతి ఒక్కరు ఇది ఇవ్వవలెను. అనంతరం స్థోమత ప్రకారము తహ్‌రీకె జదీద్, వఖ్ఫె జదీద్ లేదా ఇతర ఉద్యమములలో చందాలివ్వవలెను. కాని క్రొత్తగా బైఅత్ చేసినవారికి అలవాటు కావడానికి, పిల్లలకు అలవాటు కావడానికి, ఆదాయము లేని ఇతర పురుషులు, స్త్రీలకు ధన త్యాగములో పాల్గొనుటకు ఈ ఉద్యమములున్నవి. ఎందుకనగా అనివార్య చందా వారికి తప్పనిసరి కాదు. ఇస్లాం ప్రచార కార్యములలో అల్లాహ్ కృపానుసారము విశాలత కలుగుచున్నది, అగుచున్న విషయము కూడ స్పష్టము కావలెను. ఇందకు మనము తప్పక ధన త్యాగము గురించి శ్రద్ధ వహించవలసి యుండును, వహించవలెను కూడ. జమాఅత్‌లో యున్న ఇటువంటి ఒకరిద్దరు విమర్శకులు ఇతరుల మెదడ్లలో కూడ విషము నింపుటకు ప్రయత్నింతురు.

వీరి అవగాహన కొరకు నేను తెలుపుచున్నాను. ఇప్పుడు అల్లాహ్ కృపానుసారము ఎమ్.టి.ఏ ప్రపంచములోని అన్ని దేశములను కవర్ (Cover) చేసినది. పది ఉపగ్రహాల ద్వారా ఎమ్.టి.ఏ కార్యక్రమములు ప్రసారమగుచున్నవి. ఈ ఉపగ్రహాల ఖర్చు కాక ఎమ్.టి.ఏ ఇతర ఖర్చులు కూడ గలవు. స్టూడియో, సిబ్బంది, సామాగ్రి మొ॥నవి ఎంత ఎక్కువగా యున్నవనగా ఎటువంటి ప్రకటనలు లేనిదే ధన త్యాగముల ద్వారా మా ఉపగ్రహాలు నడుచుచున్నాయని మేము చెప్పగా ఇదెలా సాధ్యమని ఆశ్చర్యమగుదురు. కొన్ని జమాఅత్‌లు ఎమ్.టి.ఏ కొరకు కూడ చందా ఇచ్చును. సభ్యులు కూడ ఇచ్చెదరు. కాని ఖర్చులతో పోల్చినచో అవి చాలా తక్కువే. ఇతర విభాగాల నుండి (అవసరాలు) పూర్తి చేయబడును. ఇప్పుడు ఎమ్.టి.ఏ కొరకు వివిధ దేశములలో స్టూడియోలు నిర్మించబడుచున్నవి.

ఇంకా ఈ సంవత్సరం నిర్మించబడిన మస్జిదులు, ఆసుపత్రులు లేదా కేంద్ర ఆధ్వర్యములో చేయబడిన ఖర్చులు, ప్రాంతీయముగా కాదు, ప్రాంతీయ ఖుర్చులు వేరే యున్నవి. కేంద్రం ద్వారా ఖర్చు చేయబడిన మొత్తం నగదు ఈ సంవత్సరం తహ్రీకె జదీద్ నగదుకు సమానముగా యున్నది. అనివార్య చందా, వఖ్ఫె జదీద్ చందా వేరే గలదు. కేవలము నిర్మాణ ఖర్చులు, ఇతర ఖర్చులే చాలా యున్నవి. నేను ఇదొక సాధారణ వివరాలు చెప్పినాను. ఎవరి హృదయములో విమర్శ కలిగినచో నిస్సంకోచముగా కలుగవచ్చును. అల్లాహ్ కృపానుసారము చాలా క్రమశిక్షణతో ఖర్చు చేయబడును. సరైన రీతిలో ఖర్చు చేయుచు మిగులుకు కృషి చేయుబడునని మనకు తెలుసు. అధికాధికముగా మిగిలించి, జాగ్రత్త

వహించి అల్లాహ్ కార్యములకు అధిక విశాలత కల్పించువారమగుటకు జమాఅత్‌లు కూడ జాగ్రత్త పడవలెను. కనీస నగదులో అధికముగా ప్రయోజనము పొందవచ్చును.

నేను చెప్పినట్లు అల్లాహ్ స్వయముగా విశ్వాసుల హృదయములో త్యాగము చేయుమనే ఆలోచన కలిగించుచును. ఈ కొన్ని ఉదాహరణలను నేను ప్రవేశపెట్టినాను. మన ప్రయత్నము అందులో పదవ వంతు కూడ వుండదు. ధార్మిక అవసరాలు ఏమేమి యున్నవో అల్లాహ్‌కు తెలిసినందున అతడే ఈ స్ఫూర్తి కలిగించును. నేను ఉదహరించినట్లు స్వయముగా సిద్ధము చేయును. ఆఫ్రీకా సుదూర దేశములో కూర్చొని యున్న వ్యకికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా శ్రద్ధ కల్పించిరి. అల్లాహ్ మనలను పుణ్యములో భాగస్వామి చేయుచున్నాడు. ఒక సత్కార్యముతో మరల వివిధ సత్కార్యములకు మార్గములు తెరుచుకొనెను.

తహ్‌రీకె జదీద్ నూతన సంవత్సరం నవంబర్‌లో మొదలగునను విషయము మనకు తెలుసు. ఇప్పుడు నేను తహ్‌రీకె జదీద్ గత సంవత్సరం ముగింపు క్రొత్త సంవత్సరం ఆరంభమును ప్రకటింతును. తహ్‌రీకె జదీద్ 80వ సం॥ 31 అక్టోబర్ 2014తో ముగిసినది. నివేదికల అనుసారము 84,70,800 పౌండ్ల ధన త్యాగము జమాఅత్ చేసినది. అల్‌హందులిల్లాహ్. ఇది గత సం॥ కంటే 6 లక్షల ఒక వెయ్యి కొన్ని వందలు అధికం. ఇబ్బందులున్నను పాకిస్తాన్ ప్రథమ స్థానంలోనే నున్నది. పాకిస్తాన్ ప్రజలు ధన త్యాగములో ముందున్నట్లే ప్రాణ త్యాగములో కూడ ముందున్నారు. అల్లాహ్ వారి పరిస్థితులను త్వరగా మార్చి అల్లాహ్ వారికి సౌలభ్యములను కలిగించుగాక! వారికి సంతృప్తికర స్థితి ఏర్పరచుగాక! జమాఅత్ ప్రచార

మార్గములు మరింత తెరుచుకొను విధముగా పరిస్థితులు ఏర్పడుగాక!

పాకిస్తాన్ కాక ఇతర జమాఅత్‌లలో మొదటి స్థానమున జర్మని, ద్వితీయ స్థానమున ఇంగ్లాండ్. గత సం॥ ఇంగ్లాండ్ 3వ స్థానంలో యుండెను. ఇప్పుడు రెండవ స్థానం పొందినారు. అమెరికా తృతీయ స్థానంలో, కెనడా 4న, ఇండియా 5న, ఇండోనేషియా 6న, ఆస్ట్రేలియా 7న, ఆస్ట్రేలియా కూడ ఒక అడుగు ముందుకు రాగా ఇండోనేషియా వెనక్కి పోయినది.

ఆ తర్వాత మిడిల్ ఈస్ట్ రెండు జమాఅతులు గలవు. తర్వాత స్విట్జర్‌ల్యాండ్, ఘానా, నైజేరియా యున్నవి.

కరెన్సీ వసూలులో పెరుగుదల పరంగా ఘానా ప్రథమ స్థానంలో నిలిచినది. వారు ప్రాంతీయ కరన్సీ ప్రకారము 50% పెరుగుదల చేసినారు. ఆస్ట్రేలియా ద్వితీయ స్థానంలో గలదు. వారు 44%, తర్వాత 17%తో మిడిల్ ఈస్ట్ జమాఅతులు నిలిచినవి. 15%తో స్విట్జర్‌ల్యాండ్, 14%తో పాకిస్తాన్, సుమారు 13.75%తో యు.కె., ఇండోనేషియా గలదు, తర్వాత ఇండియా, జర్మనీ సమానముగా నున్నవి. ఈ పది జమాఅతులలో కెనడా చివరి స్థానంలో గలదు.

తల సరి చందా ప్రకారము అమెరికా ప్రథమ, స్విట్జర్‌ల్యాండ్ ద్వితీయ, ఆస్ట్రేలియా తృతీయ స్థానములను కైవసం చేసుకొన్నవి.

గత కొన్ని సంవత్సరములు అనగా రెండు మూడు సంవత్సరముల నుండి తహ్‌రీకె జదీద్, వఖ్ఫె జదీద్ చందాదారుల సంఖ్య పెంచాలని నేను సూచించుచున్నాను. నగదు పెరిగినదా లేదా అని చూడక చందాదారుల సంఖ్య పెరుగచున్నదా లేదా చూడవలెను. నగదు దానికదే పెరుగును.

అల్లాహ్ కృపానుసారము ఈ సంవత్సరము ఈ సంఖ్య 12 లక్షల 11 వేల 7 వందలైనది. క్రొత్తగా చేరిన వారిలో గత 4 సంవత్సరములలో 6 లక్షల సంఖ్య పెరిగినది. వీటిలో కూడ కొన్ని జమాఅతులు చాలా మంచిగా పని చేయుచున్నవి. వీటిలో కబాబీర్ ప్రథమ స్థానములో గలదు. అనంతరం బేనిన్, నైజేరియా, గేంబియా, సెనిగాల్, కేమ్రూన్, గని కనాకరి గలవు.

సంయుక్త వసూలు పరంగా ఘూనా మొదటి స్థానములో నిలిచినది. అనంతరం నైజేరియా, మారిషస్, బోర్కినాఫాసు, తన్జానియా, బేనిన్, గేంబియా, కెన్యా, సీరాలియోన్, యుగాండా గలవు.

అల్లాహ్ కృపానుసారము ప్రథమ కార్యాలయములో 5,927 సభ్యులు గలరు. కార్యాలయ రికార్డు అనుసారము వీరిలో 105గురు ఇంకా జీవించియున్నారు. ఇతర మృతి చెందిన 5,822 మంది ఖాతాలు వారి వారసులు లేదా జమాఅత్ ఇతర సత్పురుషుల ద్వారా కొనసాగుచున్నవి.

త్యాగము ప్రకారము పాకిస్తాన్‌లో మూడు పెద్ద నగరములు ఇట్లు గలవు. మొదటి స్థానములో లాహోర్ యుండగా, ద్వితీయ స్థానములో రబ్వా, మూడవ స్థానంలో కరాచి నిలిచినవి.

పాకిస్తాన్‌లో మొదటి పది స్థానములను పొందిన జిల్లాలు. సియాల్కోట్ మొదటి స్థానము. తర్వాత ఫైసలాబాద్, సర్గోధా, గూజ్రాన్‌వాలా, ఎమర్‌కోట్, గుజ్రాత్, బదీన్, నారువాల్, టోబా టేక్ సింగ్, ఖుసూర్, నన్కానా సాహెబ్.

జర్మనీ మొదటి పది జమాఅత్‌లు. రోయిడ్‌మార్క్, నోయేస్, ఫ్లోర్‌జబాయిమ్, మహ్దిఆబాద్, దరాయెఏష్, వుర్స్‌బర్గ్, నేడా, దరూఖ్సాల్,

మార్క్ బర్గ్, నోయెవెడ్.

లోకల్ జమాఅత్‌లు. హేంబర్గ్, ఫ్రన్క్‌ఫర్ట్, గ్రాస్‌గ్రౌ, డార్మష్టడ్, వేజ్‌బాదన్, మన్‌బాయిమ్, ఆఫన్‌బాఖ్, డేట్సన్ బాఖ్, మోయిర్‌ఫీల్డన్, వాల్డోరఫ్, రెడ్‌షటెడ్.

వసూలు పరంగా ఇంగ్లాండ్ మొదటి పది జమాఅత్‌లు. మస్జిద్ ఫజల్, వూస్టర్‌పార్క్, న్యూమాల్డన్, వెస్ట్‌హిల్, మాస్క్‌వెస్ట్, మర్మింగమ్ సెంట్రల్, చీమ్, రేన్జ్ పార్క్, జలింగమ్, బైతుల్‌ఫుతూహ్ పదవ స్థానములో యున్నది.

మా ప్రస్తావన కూడ చేయగలరని చిన్న జమాఅత్‌వారంటున్నారు. లిమింగ్టన్ సిపా మొదటి స్థానములో యున్నది. అనంతరం బోరన్‌మథ్, వోలూర్‌హేంప్టన్, స్పీన్ వేలి, కోయిన్ట్రీ నిలిచినవి.

మొత్తం వసూలు పరంగా ఇంగ్లాండ్ మొదటి ఐదు రీజన్లు ఇట్లు గలవు. లండన్, మిడ్ లేండ్స్, నార్థ్ ఈస్ట్, సౌత్, మిడిల్‌సిక్క్.

మొత్తం వసూలు పరంగా అమెరికా మొదటి ఐదు జమాఅత్‌లు ఇట్లు గలవు. సిలికోన్ వేలి, లాస్ ఏంజలిస్ ఈస్ట్, డెట్రాయిట్, సీఏటెల్ (Seattle), హేరస్‌బర్గ్.

కెనడాలోని లోకల్ అమారత్ (అధ్యక్షుల) వారి జమాఅత్‌లు. మొదటి స్థానములో కేల్గిరి, పీస్ విలేజ్, వాన్, వెంకూవర్, వసలు పరంగా ఐదు ప్రస్తావించదగ్గ జమాఅత్‌లు. ఏడ్‌మిన్టన్, ఆట్వా, డర్‌హమ్, సస్కాటోన్, సౌథ్‌మిల్టన్, జార్జ్ టౌన్, లాయిడ్ మినిస్టర్స్.

ఇండియాలో మొదటి పది రాష్ట్రములు ఇట్లు గలవు. మొదటి స్థానంలో కేరళ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, జమ్ముకాశ్మీర్,

ఒడిశా. బంగాల్, పంజాబ్, ఢిల్లీ, లక్షదీప్. మొదటి పది జమాఅతులు. మొదటి స్థానమున కరులాయి, రెండవ స్థానము కాలికట్, అనంతరం హైద్రాబాద్, తర్వాత ఖాదియాన్, కన్నానూర్ టౌన్, పైంగాడి, సోలూర్ కోల్కత్త, చెన్నై, బంగళూరు.

ఆస్ట్రేలియా మొదటి పది జమాఅత్‌లు. బ్లేక్ టౌన్, మెల్బోర్న్, ఎడిలేడ్, మార్జడన్ పార్క్, కేంబ్ర, మౌంట్ డ్రౌట్, బ్రిస్బేన్, తస్మానియా, పర్త్, డ్రౌన్.

వీరందరి ధన త్యాగములను అల్లాహ్ ఆమోదించుగాక! వీరి ధనము, కుటుంబములో అల్లాహ్ అనంత శుభము కల్గించుగాక! ఈ ధనమును సరైన రీతిలో వినియోగించే అనుగ్రహము జమాఅత్ వ్యవస్థకు కూడ కల్గించుగాక!

ప్రార్థనల తర్వాత నేనొక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చేయింతును. మన ఒక లోకల్ ముఅల్లిమ్/ముబల్లిఘ్ గౌ॥ అల్‌హాజ్ యూసుఫ్ అడోసిటి ఘూనా గారు 2 నవంబర్ రాత్రి పావు తక్కువ 12 గం॥లకు దైవ నిర్ణయము మేరకు మృతి చెందిరి. اِنَّا لِلّٰهِ وَاِنَّا اِلَيْهِ رٰجِعُوْنَ. 2 నవంబర్ ఉదయం బోల్గ టాంగా (Bolgatanga) జమాఅత్ అహ్వానము మేరకు వారి రీజనల్ మస్జిద్ నిర్మాణములో సూచనలివ్వడానికి కమాసి నుండి బోల్గ పోయిరి. సుమారు ఐదారు వందల దూరము గలదు. తర్వాత టమాల రీజన్‌లో క్రొత్త అహ్మదీయుల కొరకు నిర్మాణములో యున్న మస్జిద్‌ను పరిశీలించిరి. టమాలెలో వారు రాత్రి గడపవలసి యుండెను. కాని కమాసి తిరిగి పోవలెనని పట్టుబట్టిరి. వారు రమాసిలో యుంటారు. నగరములో ప్రవేశించే ముందు వారికి మూత్ర విసర్జన అవసరమొచ్చెను. బాధ కలగి బలహీనత

పెరిగిపోయెను. కారు నుండి దిగుటకు డ్రైవర్ చాలా కష్టముగా సహకరించెను. అనంతరం నాకు కడుపులో నొప్పియున్నది. కనుక తొందర వెళ్లమని అనెను. తమ ఇంటికి చేరుకొనిరి. ఇంటికి చేరుకున్న తర్వాత గదిలోకి వెళ్లే బదులు మెత్త తెప్పించుకొని వరండాలోనే పరుండి, కడుపు నొప్పి గురించి మరల ప్రస్తావించిరి. కుటుంబ సభ్యులు వారిని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లిరి. అప్పుడు వారు స్పృహలో యుండిరి. కనుక నన్ను పరుండబెట్టగలరని వైద్యులతో అనిరి. పరిశీలన మొదలు పెట్టగానే స్పృహ కోల్పోయె స్థితికి మొదలయ్యెను. ఇంతలోనే వారు మృతి చెందిరి. అప్పుడు డా॥ పిల్లలతో ఇట్లనెను. మీ తండ్రి ఇంతకు ముందు నాకు పరిచయం లేరు. కాని వారి మరణమును చూచి వారొక గొప్ప వ్యక్తి అని నేను చెప్పగలను.

కమాసిలోని ఒక క్రైస్తవ కుటుంబములో 15 డిశంబర్ 1942 తేదీన జన్మించిరి. ధర్మము వైపు బాల్యము నుండే అతి శ్రద్ధ కలిగియుండిరి. ఒక సారి వెస్ట్ రీజన్‌లో తమ చిన్నాన వెంట యుంటూ అక్కడే చదువుకుంటుండిరి. ప్రపంచములోని మొత్తం సుఖశాంతులను, ధనమును పొందినను అల్లాహ్ నాతో రాజీ పడనిచో నాకేమి లాభము కలుగును. చిన్నాన సినిమా వ్యాపారము చేయుచున్నందున సినిమాలు చూచే అలవాటు వారికి కూడ పడుచుండెను. కనుక దానితో వారికి అసహ్యత కలిగి వదిలిపెట్టి వచ్చిరి.

అనంతరం రోమన్ కేథలిక్ చర్చికి వెళ్లి ఇట్లు దుఆ చేసిరి. ఓ దేవుడా! నా జీవనము నీ అసంతృప్తికి కారణమైనచో నీవు నాతో రాజీ పడినప్పుడే నా ప్రాణము తీసుకొనుము. అల్లాహ్ కూడ వారి దుఆను

ఆమోదించెను. తదనంతరం అహ్మదియ్యత్‌ను స్వీకరించే అనుగ్రహము వారికి లభించినది. సంఘటన స్థలముననే వారి దుఆ ఆమోదించినట్లు అర్థమవుతుంది. దుఆ ముగించుకొని బయటికి రాగానే వారికి ఒక మిత్రుడు కలిసెను. (వారి మొదటి పేరు జోజఫ్ యుండెను) అతడిట్లనెను. జోజఫ్! ఒక జమాఅత్ ప్రచారము వినే అవకాశము నాకు కలిగినది. నాకు నచ్చినది. ఆ జమాఅత్‌లో ప్రవేశించుటకు నేను మిషన్ హౌజ్ పోవుచున్నాను. యూసుఫ్ ఎడొసై గారితో నా వెంట నీవు కూడ రాదలచినచో రాగలవు. అవునని వారనిరి. ఇద్దరు కమాసీ మిషన్ హౌజ్ పోయిరి. అక్కడ వారు సంస్థ ముబల్లిఘ్‌తో సమావేశమైరి. ఎవరు బైఅత్ చేయుటకు వచ్చినారో తెలుసుకోకుండానే ఇద్దరికి బైఅత్ నిబంధనలు వినిపించెను. అనంతరం ఎవరు బైఅత్ చేయదచినారో చెప్పండని అడిగిరి. దానిని విని వెంటనే మేమిద్దరం బైఅత్ చేయదలచినామని యూసుఫ్ ఎడిసిటి గారినిరి. ఈ విధముగా అహ్మదియ్యత్‌లో చేరిరి. అప్పుడు వారి వయసు 16 సంవత్సరములు యుండెను. అనంతరం వారికి తల్లిదండ్రుల వ్యతిరేకతను ప్రత్యేకంగా తమ తండ్రి వ్యతిరేకతను అనుభవించాల్సివచ్చినది. కాని వారు ఆ సత్యముపై స్థిరముగా యుండిరి. సత్యమును వీడలేదు. తర్వాత ముఅల్లిమ్ అయి లేదా అంతకు ముందే తమ తండ్రికి విపరీతముగా ప్రచారము చేసినందున వారు కూడ అహ్మదియ్యత్ స్వీకరించిరి.

20 సం॥ వయసులో వారు జామిఅతుల్ ముబష్షిరీన్ ఘానాలో విద్యాభ్యాసం పూర్తి చేసిరి. తర్వాత అమీనా ఎడొసైతో వారి వివాహమైనది. అహ్మదియ్యత్ స్వీకరించిన తర్వాత వరుసగా ఆధ్యాత్మిక దశలను అధిరోహించిరి. 40 సంవత్సరముల వయసులో వారు తీవ్ర

అనారోగ్యమునకు గురైరి. వైద్యులు ఏకగ్రీవంగా వారి కాలు నరికివేయక తప్పదని, మరో చికిత్స లేదని నిర్ణయించిరి. ఇది చికిత్సలేని వ్యాధి నీవు ఎక్కువ రోజులు బ్రతక లేవని కూడ కొందరు వైద్యులు అనిరి. వైద్యులు చికిత్స చేసి ఇబ్బంది పడ్డప్పుడు అనేక సార్లు నేనే స్వయాన టీకా వేసుకునేవాడిని. ప్రభావిత కాలును చూచి ఓ కాలు! నేను దైవ దాసుడను. మసీహ్ మౌవూద్ సేవకుడను. నేను వివిధ ప్రాంతములకు వెళ్లి ప్రచారము చేయవలసి యున్నది. కనుక నీవు అవరోధం కలిగించలేవని అనేవారు. నేను స్వయముగా వారిని చూచినాను. ప్రచారపు అనంత ఉత్తేజము వారిలో యుండెను. తర్వాత చికిత్స కొరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె (రహ్మ) వారిని అమెరికా పంపిరి. డాక్టర్ గారికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రామె (రహ్మ) ఉత్తరములో ఇట్లు వ్రాసిరి. మీరు యూసుఫ్ చికిత్సలో పాల్గొంటున్నందుకు మీరు అదృష్టవంతులు. యూసుఫ్ మీ వద్దకు వచ్చినట్లు భావించకుము. నేనే మీ వద్దకు వచ్చినట్లు భావించుము. ఎందుకనగా నాకు యూసుఫ్ చాలా చిరంజివి. నా పట్ల మీరు శ్రద్ధ వహించగలినంత శ్రద్ధ వారి పట్ల వహించగలరు.

వారికి నాలుగు శస్త్ర చికిత్సలు సూచించనైనవి. వాటిని డాక్టర్ హమీదుర్రహ్మాన్ గారు చేయవలసి యుండెను. మూడవ ఆపరేసన్ తర్వాత నేను ఆపరేషన్ చేయించుకోనని యూసుఫ్ గారనిరి.

హుజూరె అన్వర్ వారి సద్గుణములను, సేవలను క్లుప్తముగా ప్రస్తావించింరి. అల్లాహ్ కీ.శే.ని స్థానములను పెంచాలని, వారి సంతానము కూడ విధేయత, విశ్వసనీయతలో అభివృద్ధి చెందుగాక! (ఆమీన్).

✪ ✪ ✪